రాకేశ్‌రెడ్డిని గెలిపించాలి

మాట్లాడుతున్న ఆకోజు సునీల్‌కుమార్

భద్రాచలం, మే 19: గ్రాడ్యుయేట్స్ నిరుద్యోగుల గళం రాకేశ్‌రెడ్డి అని, బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విద్యావంతుడు, మేధావి అయిన ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బీఆర్ఎస్ మండల నాయకుడు ఆకోజు సునీల్‌కుమార్ అన్నారు. ఆదివారం బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 27న జరుగనున్న ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

లిస్ట్ అందజేస్తున్న లక్కినేని సురేందర్‌రావు

టేకులపల్లి, మే 19: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేశ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ లక్కినేని సురేందర్ ఆధ్వర్యం మండ ల వ్యాప్తంగా ఆదివారం ప్ర చారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సురేందర్ పాల్గొన్ని రాకేశ్‌రెడ్డిని నల్గొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాలని, ప్రతిఒక్కరూ సైనికులుగా పనిచేయాలని కోరారు. మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బోడ బాలునాయక్, నాయకులు సత్యనారాయణ, శివ, మూడ్ మంగ్యానాయక్, ప్రసాద్ పాల్గొన్నారు.

కేటీఆర్ పర్యటనను జయప్రదం చేయాలి

టేకులపల్లి, మే 19: బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ఇల్లెందు పర్యటను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్‌గౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఇల్లెందు సింగరేణి గ్రౌండ్‌లో పట్టభద్రుల ఎన్నికల్లో భాగంగా ఏనుగుల రాకేశ్‌రెడ్డి విజయం కోసం ఏర్పాటు చేసే సభలో కేటీఆర్ పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.

నేడు బొడ్రాయి 3వ వార్షికోత్సవం

సారపాక, మే 19: సారపాకలోని ముత్యాలమ్మపేటలో కొలువైన శ్రీముత్యాలమ్మ అమ్మవారి ఆలయ బొడ్రాయి వార్షికోత్సవం సోమవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 8 గంటలకు పుణ్యాహవచనం(జలాభిషేకం) అనంతరం మండపారాధన, నవగ్రహ మండపారాధన, లక్ష్మీనర్సింహ హోమం ఉంటుందని పేర్కొన్నారు.

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ఇల్లెందు రూరల్, మే 19: ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బీ.అరుణకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23న భద్రాచలంలోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు తమ మార్కుల మెమోతో పాటు టీసీ, స్టడీ కండక్ట్, కుల, ఆదాయ ధ్రువపత్రాలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో కౌన్సెలింగ్ కేంద్రానికి హాజరుకావాలని సూచించారు.

'రాజా' స్టెప్పు వేస్తే..

ఎన్నికలు ముగిసిన సక్సెస్ మీట్‌లో ఎస్పీ రోహిత్‌రాజ్ అదిరే డ్యాన్స్

సక్సెస్‌మీట్‌లో స్టెప్పులు వేస్తున్న ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, మే 19: 'రాజా చెయ్యి వేస్తే..' అనే పాటలో ఆనాడు కమల్‌హాసన్ నటించిన 'విచిత్ర సోదరులు' సినిమా సక్సెస్ అయినట్లే.. జిల్లా పోలీస్ బాస్ రోహిత్‌రాజు 'రాజా స్టెప్పు వేస్తే..' అన్నట్లుగా ఆయన చేసిన అదర గొట్టే డ్యాన్స్ సూపర్ 'సక్సెస్' అయింది. సాధారణ ఎన్నికలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు ఆధ్వర్యంలో పాల్వంచలోని సుగుణా గార్డెన్స్‌లో ఆదివారం 'సక్సెస్ మీట్' నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులంతా కలిసి సదరదాగా ఆటపాటలతో జోష్ కనబరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ రోహిత్‌రాజు ఆర్ఎస్సై పగిడిపెల్లి ఓమ్ ప్రకాశ్‌తో కలిసి వేసిన డ్యాన్స్ స్టెప్పులు అదర గొట్టేలా ఉండడంతో ఆ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది. గతంలో కూడా ఎస్పీ రోహిత్‌రాజు ఐపీఎస్ ట్రైనింగ్ పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 'ముక్కాలా.. ముకాబులా' పాటకు వేసిన డ్యాన్స్ వీడియోకి మంచి క్రేజ్ వచ్చిన విషయం విదితమే.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327714-All

★ప్రముఖ కంపెనీ BERAR FINANCE లో Recovery Agents మణుగూరు, కొత్తగూడెం బ్రాంచీలలో పనిచేయుటకు కావలెను. అర్హత : డిగ్రీ, అనుభవం : 2 వీలర్ రంగంలో Recovery/ Collection చేసిన అనుభవం కలవానరికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు సంప్రదించగలరు. సెల్ :8010904737 (Whatsapp)
KMM

నిరుద్యోగులకు సువర్ణావకాశం

★Training and Placements ... BPO మరియు Software Companies లో నిష్ణాతులైన 15 సం॥ ల అనుభవం కలిగిన ఫ్యాకల్టీ చేత ట్రైనింగ్ ఇచ్చి ప్లేస్మెంట్ చూపించబడును. వివరాలకు సంప్రదించండి ॥. 7731948028
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం

అశ్వారావుపేట టౌన్ : కురుస్తున్న వర్షం

మణుగూరు టౌన్: వర్షం కురుస్తున్న దృశ్యం

చండ్రుగొండ: వర్షానికి తడిసిన మొక్కజొన్నలు

అశ్వారావుపేట టౌన్, మే 19 : అశ్వారావుపేటలో ఆదివారం భారీ వర్షం కురిసింది. రెండు రోజులుగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకొని వర్షం కురుస్తోంది. అంతేకాక వాతావరణం చల్లబడటంతో ప్రజలు కొంత ఉపశమనం పొందారు. భారీ వర్షంతో పట్టణంలోని రహదారులు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. మరో రెండు రోజులుపాటు వర్షం వచ్చే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

మణుగూరు టౌన్, మే 19: వేసవి ఎండలు, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలకు ఆదివారం సాయంత్రం ఏకధాటిగా కురిసిన వర్షం కొంత ఊరటనిచ్చింది. భారీ వర్షంతో ప్రజలు ఇంటి నుంచి కదలకపోవడంతో పాటు మణుగూరులో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో ఉక్కపోతలతో సతమతమవుతున్న ప్రజలు సేదతీరారు.

కరకగూడెం, మే 19: మండల వ్యాప్తంగా ఆదివారం సాయంత్రం నుంచి జోరు వర్షం కురుస్తుంది. నాలుగు రోజులుగా ఓ మోస్తారు నుంచి సాధారణ వర్షపాతం నమోదవుతుంది. ముందస్తుగా వర్షాలు కురుస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చండ్రుగొండ, మే 19 : అకాల వర్షానికి చేతికొచ్చిన పంట దెబ్బతిన్నది. మండలంలోని గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన రైతు బొగ్గుల వెంకటేశ్వర్లుకి చెందిన నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న పంట సుమారుగా 100 క్వింటాలు పంట కల్లంలో ఆరబెట్టాడు. ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పంట మొత్త తడిసి ముద్దయింది. చేతికొచ్చిన పంట వర్షానికి తడిసిందని, ప్రభుత్వమే తడిసిన పంటను కొనుగోలు చేయాలని రైతు కోరాడు.

కొబ్బరిచెట్టుపై పిడుగు..

చర్ల, మే 19: చర్ల మండలంలో కొన్ని గ్రామల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. మరి కొన్ని గ్రామాల్లో ఒక మోస్తరు వర్షపాతం నమోదైంది. అయితే మండలంలోని ఆర్.కొత్తగూడెం గ్రామ పంచాయతీ దానవాయిపేట నూపా వెంకటేశ్వర్లు ఇంటి సమీపంలో కొబ్బరిచెట్టుపై పిడుగు పడింది. దీంతో ఆ చెట్టుపై మంటలు వ్యాపించాయి. కా ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టమూ జరగలేదు.

చర్ల : దానవాయిపేట చెట్టుమీద పడిన పిడుగు

రైతుల ముసుగులో 'రియల్ దందా'

పట్టించుకోని అధికారులు

అక్రమంగా చెరువుమట్టి తరలింపు

అక్రమంగా మట్టి తోలుతున్న ట్రాక్టర్లు

పాల్వంచ, మే 19: పారిశ్రామిక కేంద్రమైన పాల్వంచ పట్టణంలోని పాత పాల్వంచ – పాల్వంచ మధ్యన ఉన్న చింతలచెర్వు మట్టిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతుల ముసుగులో అక్రమంగా తరలిస్తున్నారు. వివరాల్లోకెళ్తే.. చింతలచెర్వు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లతో చేపట్టిన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ క్రమంలో చెరువులో పూడికమట్టిని తరలించేందుకు నీటిపారుదల శాఖాధికారులు అనుమతులు ఇచ్చారు. ఇది రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వరంగా మారింది. వాస్తవంగా జిల్లా కలెక్టర్ ఈ చెరువును పరిశీలించి చెరువులో పూడికను తీసేస్తే నీటి సామర్థ్యం పెరుగుతుందనే ఉద్దేశ్యంతో అధికారులకు ఆదేశాలు జారీచేశారు. దీన్ని అడ్డం పెట్టుకొని కొందరు అధికారులు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. చెరువుమట్టిని వరి పొలాలకు వినియోగిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. అయితే చింతలచెర్వు ఆయకట్టులో రైతులెవ్వరూ కూడా మట్టిని తీసుకపోవడం లేదు.. కానీ కొందరు రియల్ఎస్టేట్ వ్యాపారులు రైతుల పట్టాదారు పాస్‌పుస్తకాలు తీసుకెళ్లి అనుమతులు తెచ్చుకొని చెరువుమట్టిని తరలిస్తున్నారు. ఇళ్ల ప్లాట్లలో ఆ మట్టిని నింపి చదును చేస్తున్నారు. లారీల్లో సైతం మట్టిని తరలిస్తుండగా గొల్లగూడెం గ్రామస్తులు ఇటీవల అడ్డుకున్నారు. దీంతో లారీల్లో మట్టి తోలకాలను ఆపివేశారు. ట్రాక్టర్లకు అనుమతులు ఇవ్వడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఇళ్ల ప్లాట్లు, రియల్ఎస్టేట్ భూముల్లోకి మట్టిని యథేచ్ఛగా తరలిస్తున్నారు.

అవినీతి జరిగితే చర్యలు తీసుకుంటాం..

పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న రైతులకు మాత్రమే చెరువుమట్టిని తీసుకెళ్లేందుకు నీటిపారుదలశాఖ ఈఈ అనుమతిస్తున్నారు. మట్టి తరలింపును మేము ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. అధికారులు డబ్బులు తీసుకున్నారన్నది అవాస్తవం. రియల్ఎస్టేట్ వ్యాపారులు ఎక్కడైనా అవినీతి, అక్రమాలకు పాల్పడితే పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– మంగూ, నీటిపారుదలశాఖ ఏఈ

ఘనంగా సత్యనారాయణ స్వామి కల్యాణం

స్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, మే 19: భద్రాచలం సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో ఆదివారం సత్యనారాయణ స్వామివారి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు ఉదయం స్వామివారి ఉత్సవమూర్తులకు బేడా మండపంలో అభిషేక తిరుమంజనం జరిపి, నూతన వస్త్రాలను అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణ వేడుకను జరిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు అమరవాది విజయరాఘవన్, అమరవాది వెంకట్రాఘవన్ పాల్గొన్నారు.

వైభవంగా సత్యదేవుని తిరుకల్యాణం

సారపాక, మే 19: సారపాకలో కొలువైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీసత్యనారాయణస్వామి తిరుకల్యాణం ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ వేడుకను తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి కల్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు, అర్చకులు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి వద్ద భక్తుల సందడి

పాల్వంచ రూరల్, మే 19 : మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. ఆలయప్రాంగణం, సత్రాల సముదాయం నిండిపోయింది. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సత్రాలు నిండపోవడంతో చెట్లకింద వంటా వార్పు చేసుకున్నారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

పర్ణశాల రామున్ని దర్శించుకున్న డీసీపీ

పర్ణశాల, మే 19: ప్రముఖ పుణ్యక్షేత్రమైన పర్ణశాల రామున్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విజయవాడ డీసీపీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. పర్ణశాల ఆలయంలో ముందుగా ఆయనకు అర్చకులు, అధికారులు సాదర స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంచవటి నారచీరెల ప్రాంతాలను సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో అర్చకులు, అధికారులు, దుమ్ముగూడెం పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

'ఫ్రెండ్స్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో రక్తదానం

రక్తదానం చేస్తున్న మహిళలు

కొత్తగూడెం అర్బన్, మే 19: తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చింది. ఆదివారం 'ఫ్రెండ్స్ ఫౌండేషన్', మాది కొత్తగూడెం అబ్బా(ఎంకేఏ) సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ల ఆధ్వర్యంలో సంకల్ప వాలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో మెగా రక్తదానం శిబిరం నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు చెక్కా శ్రీకాంత్, బి.గౌతం, పి.అనిత మాట్లాడుతూ... తలసేమియా జన్యుపరమైన రక్త రుగ్మత వ్యాధి అని సరైన చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకరంగా మారుతుందన్నారు. జిల్లాలో సుమారు 600మంది తలసేమియా వ్యాధిలో బాధపడుతున్నారని, వారందరి ప్రాణాలు నిలవాలంటే రక్తం ఎంతో అవసరమన్నారు. ప్రతి మూడునెలకొకసారి సుమారు 100మందికి పైగా యువత రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వై.సత్యసాయి, కె.చరణ్, బి.సైదులు, పి.రవిచందర్, ఎ.సుధీర్, బి.ఉదయ్‌కిరణ్, జె.జెశ్వంత్, కె.శివకుమార్, టి.నందిత్, మహేష్, చంటేశ్వర్, ఇ.కౌషిక్, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ చౌహాన్ పాల్గొన్నారు.

'పుచ్చలపల్లి' నిస్వార్థ సేవలు ఆదర్శం

అశ్వారావుపేట, మే 19 : ప్రజలకు నిస్వార్థ సేవలు చేసిన అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శనీయులని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యుడు కొక్కెరపాటి పుల్లయ్య కొనియాడారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో 'పుచ్చలపల్లి' వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

చండ్రుగొండ, మే 19 : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని, ఆయన చూపిన బాటలో యువత పయనించాలని సీపీఎం మండల కార్యదర్శి ఐలూరి రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఎం కార్యాలయంలో సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దమ్మపేట, మే 19 : సుందరయ్య జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పిట్టల అర్జున్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు.

సారపాక, మే 19: పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ప్రతిఒక్కరూ ముందుకు తీసుకుపోవాలని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఆదివారం బూర్గంపహాడ్ మండల కేంద్రంతో పాటు సారపాకలో సుందరయ్య వర్ధంతి నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం కార్యాలయాల ఎదుట జెండా ఆవిష్కరించారు.

నర్సయ్యకు ఎమ్మెల్యే నివాళి

చుంచుపల్లి, మే 19 : పేదల సంక్షేమం కోసం పరితపించిన వ్యక్తి బందెల నర్సయ్య అని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఆదివారం సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు, డీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వర్కర్స్ యూనియన్ నేత నర్సయ్య చిత్రపటానికి రుద్రంపూర్‌లోని ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళి అర్పించారు.

క్రీడాకారుడి మృతికి సంతాపం

కొత్తగూడెం టౌన్, మే 19 : సింగరేణి క్రీడాకారుడు పాశం వెంకటసత్యనారాయణ(కరుణ కుమార్) అనారోగ్యంతో మృతిచెందారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదివారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సింగరేణి స్పోర్ట్స్ సెక్రటరీ పాన్‌నెట్, చందర్‌రావు, కోడి వీరయ్య, ఏవీ రామారావు, గణేష్ రెడ్డి పాల్గొన్నారు.

మామపై అల్లుడి దాడి.. నలుగురిపై కేసు నమోదు

పాల్వంచ రూరల్, మే 19: పాతకక్షలను దృష్టిలో ఉంచుకొని మామపై అల్లుడు దాడి చేసిన ఘటన మండలంలోని ప్రభాత్‌నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని ప్రభాత్‌నగర్‌కు చెందిన ఆర్.వైష్ణవికి మణుగూరుకు చెందిన చంద్రారెడ్డితో గత ఏడాది వివాహం జరిగింది. కొద్ది రోజులపాటు వారి దాంపత్యం సజావుగానే సాగింది. తర్వాత ఆమె భర్త, అతడి చెల్లెలు, అత్త, మామ కలిసి వైష్ణవిని వేధించడం మొదలుపెట్టారు. అదనపు కట్నం, లాంఛనాలు తీసుకురావాలంటూ వేధించేవారు. భర్త చంద్రారెడ్డి భార్య వైష్ణవిని హింసించేవాడు. ఈ క్రమంలో ఈ ఏడాది ఏప్రిల్ నెలలో వైష్ణవి, చంద్రారెడ్డిల కుమార్తె బారసాల కార్యక్రమం ప్రభాత్‌నగర్‌లో జరిగింది. ఆ కార్యక్రమానికి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులు హాజరై వైష్ణవి, ఆమె కుటుంబ సభ్యులతో ఘర్షణ పడి వెళ్లారు. ఈ క్రమంలో ఈ నెల 11న రాత్రి చంద్రారెడ్డి ప్రభాత్‌నగర్ వచ్చి మామ రవీంద్రారెడ్డిపై కత్తితో దాడి చేసి వెళ్లాడు. దీంతో వైష్ణవి ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆమె భర్త చంద్రారెడ్డి, అతడి చెల్లెలు కీర్తి, అత్త సరిత, మామ రామిరెడ్డిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

కిరాణాషాపులో సామాన్లు ధ్వంసం

పాల్వంచ రూరల్, మే 19 : అప్పు ఇవ్వనందుకు కిరాణాషాపులో సామాన్లను ధ్వంసం చేసిన ఘటన మండలంలోని నాగారంకాలనీలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... విలాసాగరపు రాధమ్మ నాగారంకాలనీలో కిరాణా షాపు నడుపుకుంటూ జీవనం సాగిస్తుంది. అదే గ్రామానికి చెందిన బానోతు రాము కిరాణా వస్తువులు కావాలని రాధమ్మను అడిగాడు. గతంలో చేసిన అప్పు తీరిస్తేనే సామాన్లు ఇస్తానని ఆమె చెప్పడంతో రాముకు ఆగ్రహం కలిగింది. సామాన్లు ఇవ్వనందుకు ఆమెతో ఘర్షణపడి కోపంతో షాపులో ఉన్న జిరాక్స్‌మిషన్, ల్యాప్‌ట్యాప్, ఎలక్ట్రానిక్ కాంటాలను ధ్వంసం చేశాడు. షాపులోని మరికొన్ని సామాన్లును విసిరివేశాడు. సామాన్ల విలువ రెండు లక్షలు ఉంటుందని రాధమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రామయ్యకు స్వర్ణ పుష్పార్చన

భద్రాచలం, మే 19: భద్రాచలం సీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో ఆదివారం అంతరాలయంలోని మూలవరులకు 108 స్వర్ణ పుష్పాలతో అర్చన నిర్వహించారు. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం చిత్రకూట మండపంలో స్వామివారికి కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న దాతలకు స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలను అందజేశారు.

మండలంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే పర్యటన

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

దుమ్ముగూడెం, మే 19: మండలంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆదివారం పర్యటించారు. విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన వారు గ్రామాల్లో ప్రజలు విద్యుత్‌పరంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. విద్యుత్‌శాఖ అధికారులతో మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో విద్యుత్ స్తంభాలు, నూతన ట్రాన్స్‌ఫార్మర్‌లు ఏర్పాటు చేయాలని, విద్యుత్‌పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వీరమాచినేని వినీల్, కనుబుద్ది దేవా తదితరులు పాల్గొన్నారు.

సీఎంపీఎఫ్ సమస్యలను పరిష్కరించుకోవాలి'

ఇల్లెందు రూరల్, మే 19: సీఎంపీఎఫ్ సమస్యలను కార్మికులు పరిష్కరించుకోవాలని సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ సూచించారు. ఈ మేరకు ఇల్లెందులోని తన కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. ఈ నెల 23న ఉదయం 11 గంటలకు వైసీవోఏ క్లబ్‌లో పెన్షన్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం అసిస్టెంట్ కమిషనర్ హాజరవుతారన్నారు. ఉద్యోగులు, మాజీ ఉద్యోగులు సకాలంలో కార్యక్రమానికి వచ్చి తమ సీఎంపీఎఫ్ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

టీఎస్ఎప్‌సెట్‌లో పూర్వ విద్యార్థి ప్రతిభ

దమ్మపేట, మే 19 : తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాల్లో పూర్వ విద్యార్థి తన ప్రతిభను కనబర్చాడు. ఆదివారం బోటనీ బాలాజీ ఒమేగా స్కూల్ యాజమాన్యం మాట్లాడుతూ.. ఎప్‌సెట్ –2024 ఫలితాల్లో తమ పాఠశాలలో చదివిన పూర్వవిద్యార్థి నల్లబోతుల భరత్ తేజ రాష్ట్ర స్థాయిలో 162వ ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందని సంస్థ చైర్మన్ బాలాజీ తెలిపారు.

యువత క్రీడల్లో రాణించాలి

క్రికెట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జారే

దమ్మపేట, మే 19 : యువత చదువుతోపాటూ క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని మందలపల్లి ఏపీఆర్ఎస్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రికెట్ ఆడి యువతను ఉల్లాస పరిచారు.

స్థానికులకు బొగ్గు లోడింగ్ అవకాశం కల్పించాలి

మణుగూరు టౌన్, మే 19: స్థానిక లారీలకు బొగ్గు లోడింగ్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సత్తుపల్లికి చెందిన లారీల యాజమానులు చేస్తున్న ఆందోళనలకు మణుగూరు లారీ ఓనర్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సింగరేణి గనుల ప్రారంభ సమయంలో 40 శాతం బొగ్గు స్థానిక లారీలకు అవకాశం ఇస్తామని చెప్పిన యాజమాన్యం ఇప్పుడు ఇచ్చిన హామీని విస్మరిస్తోందన్నారు. కార్యక్రమంలో మిడిదొడ్ల నాగేశ్వరరావు, శ్రీను, వెంకన్నబాబు, లాలు, తాతబ్బాయి, అంజయ్య, రామకృష్ణ, మురళీ, ఉప్పలయ్య, నాగయ్య శ్రీను ఉన్నారు.

గార్డు నియామకాల్లో పారదర్శకత పాటించాలి

మణుగూరు టౌన్, మే 19: సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల నియామకాలు పారదర్శకంగా నిర్వహించాలని కోరుతూ ఆదివారం ఐఎన్‌టీయూసీ నాయకులు జీఎం దుర్గం రాంచందర్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణి సామాజిక బాధ్యతలో భాగంగా నిర్వాసితులకు, ప్రభావ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించాల్